www.prajasakti.com

# ప్రజాశక్తి

బుధవారం 4 డిసెంబర్ 2024







## విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

విద్యార్థులు శాస్త్రీయ దక్పథంతో లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాకారానికి నిరంతరం శ్రమించాలని రిటైర్డ్ ఇస్రో సైంటిస్ట్ యాళ్ళ శివ ప్రసాద్ సూచించారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక రవీంద్ర స్కూల్ నందు మంగళవారం జెవిఎల్ నరసింహరావు అధ్యక్షతన రాకెట్ ప్రయోగాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ సైంటిస్ట్ శివ ప్రసాద్ విద్యార్థులకు రాకెట్ ప్రయోగాలు స్పేస్ సైన్స్‌పై గ్లోబ్ మోడల్స్,రాకెట్ మోడల్స్ ద్వారా రాకెట్ ప్రయోగాలలో ఎదురయ్యే సమస్యలు, వాటిని అధిగమించేందుకు సైన్స్ ఏ విధంగా దోహదం చేస్తుందో వివరించారు. అలాగే గాడిలంక జడ్‌పి ఉన్నత పాఠశాల లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర పాఠశాల కరస్పాండెంట్ పి.లక్ష్మీ శ్రీనివాసన్ పివివిఎస్ఎన్ఎం. రాజు ఎన్ సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారానికి తెర

- 5న టీచర్స్ ఎంఎల్‌సి పోలింగ్
- వ్యూహ ప్రతివ్యూహాల్లో అభ్యర్థులు
- బరిలో పిడిఎఫ్ అభ్యర్థిగా గోపిమూర్తి

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఉప ఎన్నిక ప్రచారానికి మంగళవారం సాయంత్రం 5 గంటలతో తెర పడింది. ప్రచారం ముగియడంతో వ్యూహ ప్రతివ్యూహాల్లో అభ్యర్థులు ఉన్నారు. ఈనెల 5న పోలింగ్ జరుగనుంది. ఆ రోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహణకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. గతంలో పిడిఎఫ్ ఎంఎల్‌సిగా ఉన్న షేక్ సాబ్జీ అకాల మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. మొత్తం ఆరుగురు అభ్యర్థులు ఈ ఎన్నికల బరిలో నిలిచారు. సాబ్జీ స్థానంలో పిడిఎఫ్ అభ్యర్థిగా బొర్రా గోపిమూర్తి పోటీలో ఉన్నారు. మరో ఐదుగురు స్వతంత్రంగా పోటీ చేస్తున్నారు. వీరిలో రామచంద్రాపురం మండలం ద్రాక్షారామం గ్రామానికి చెందిన గంధం నారాయణరావుకు వైసిపి నేతలు కొందరు పరోక్షంగా మద్దతుగా ఉన్నారు. కూటమి సర్కారు ఎవరికీ మద్దతు ఇవ్వడం లేదు.

**ప్రత్యేక క్యాజువల్ లీవు**

తూర్పు, పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గానికి జరునున్న ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఓటర్లుగా ఉన్నవారికి పోలింగ్ రోజున స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేస్తూ ఎన్నికల అధికారి, కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి ఆదేశాలు జారీ చేశారు.

**పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల వివరాలు**

| జిల్లా పేరు | పోలింగ్ బూత్‌లు | ఓటర్లు |
|---|---|---|
| కాకినాడ | 22 | 3,418 |
| తూర్పు గోదావరి | 20 | 2,990 |
| కోనసీమ | 22 | 3,296 |
| ఎన్‌టిఆర్ | 12 | 637 |
| పశ్చిమ గోదావరి | 20 | 3,729 |
| ఏలూరు | 20 | 2,667 |
| మొత్తం | 116 | 16,737 |



తాళ్లపూడిలో గోపిమూర్తి తరుపున ప్రచారం చేస్తున్న నాయకులు



ప్రచారం ముగియడంతో ఉండ్రాజవరంలో మద్యం షాపును మూసేస్తున్న నిర్వాహకులు

ప్రయివేట్ సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా సంబంధిత యాజమాన్యాలు తగు వెసులుబాటు కల్పించాలని ఆదేశించారు. విధులకు ఒక గంట ఆలస్యంగా హాజరైయ్యేందుకు లేదా షిఫ్ట్‌ల అడ్జస్ట్ మెంటు లేదా కొద్ది సమయం విధుల నుంచి వెళ్లి వచ్చేందుకు అనుమతించాలని స్పష్టంగా పేర్కొన్నారు. పోలింగ్ జరిగే కార్యాలయాలు, విద్యాసంస్థలకు 4, 5 తేదీల్లో, కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించే భవనాల్లోని ఈ నెల 9న సెలవు దినాలు ప్రకటిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

**చివరి రోజు జోరుగా ప్రచారం**

చివరి రోజు కావడంతో అభ్యర్థులు జోరుగా ప్రచారాన్ని నిర్వహించారు. పిడిఎఫ్ అభ్యర్థిగా ఉన్న గోపిమూర్తి సుడిగాలి ప్రచారం చేశారు. ఆయన మద్దతు దారులు ఉపాధ్యాయులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. మొదటి నుంచి ఉద్యమాల్లో ఉన్నానని, తనను గెలిపించడమే మాజీ ఎంఎల్‌ఎ షేక్ సాబ్జీకి ఇచ్చే నిజమైన నివాళి అంటూ గోపిమూర్తి ప్రచారం సాగించారు. తనను గెలిపిస్తే ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలపై పోరాడతానని తెలిపారు. తాళ్లపూడిలో యుటిఎఫ్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈనెల 5న జరిగే టీచర్స్ ఎంఎల్‌సి ఎన్నికల్లో ప్రతి ఓటరు మొదటి ప్రాధాన్యత ఓటును బొర్రా గోపిమూర్తికి వేసి గెలిపించాలని యుటిఎఫ్ నాయకులు ప్రచారం నిర్వహించారు. సాబ్జీ ఆశయాలు నెరవేరాలంటే బొర్రాను గెలిపించాలని కోరారు. మండలంలో గల 61 మంది ఓటర్లను ఇంటింటికీ వెళ్లి కలిసి ఓట్లు అభ్యర్థించారు.

**స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు: కలెక్టర్**

డిసెంబర్ 5న జరిగే ఉమ్మడి తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నిక ప్రక్రియ స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంఎల్‌సి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ షాన్‌మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల ఏర్పాట్లుపై డిఆర్ఒ జి.వెంకటరావు, ఆర్‌డిఒలతో కలిసి అన్ని మండలాల తహాశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ పోలింగ్ రోజున అనుసరించాల్సిన విధానం, వెబ్ కాస్టింగ్, పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్‌కి తరలించడం, రిసెప్షన్ సెంటర్లు సెక్టార్, రూట్ అధికారాలు, పోలీస్ బందోబస్తు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు వంటి ఏర్పాట్లపై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. డిసెంబర్ 5వ తేదీ పోలింగ్ ప్రారంభం నుంచి చివరి వరకు ఎటువంటి తప్పులకు తావులేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నిక జరిగేందుకు కృషి చేయాలన్నారు. మొత్తం ఐదుగురు పోటీలో ఉన్నారని, కాకినాడ జిల్లాలో 22 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పోలింగ్ సిబ్బందికి కాకినాడ మెక్లారెన్ పాఠశాల వద్ద, పెద్దాపురం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో 4వ తేదీ ఉదయం 9:00 గంటల నుంచి పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ మొదలవుతుందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లోని వెబ్ కాస్టింగ్ విధానంలో పోలింగ్ నిర్వహిస్తామన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను జెఎన్‌టియుకెలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు సురక్షితంగా తరలించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ ఎన్నికల విభాగం ఉప తహాశీల్దార్ ఎం.జగన్నాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి మంగళవారం కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ జిల్లా అధికారులతో కలిసి వివిధ మండలాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత ఇసుక విధానం, ధాన్యం సేకరణ, పిజిఆర్ఎస్, రీ సర్వే సరిహద్దురాళ్లపై పేర్ల తొలగింపు తదితర అభివృద్ధి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీవెన్స్ అర్జీలను అత్యంత నాణ్యతతో రీఓపెన్కు ఆస్కారం లేకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెసి టి.నిషాంతి, డిఆర్ఓ వి మదన్మోహన్రావు, పిడి డిఆర్డిఏ డాక్టర్ శివశంకర ప్రసాద్, పిడి డ్రామా మధుసూదన్, డీఈవో ఎస్ కే సలీం భాష, జిల్లా అధికారులు, క్షేత్రస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

**ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాల బంద్**

ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఉప ఎన్నికలకు డిసెంబర్ 5 న పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి డిసెంబర్ 3 సాయంత్రం 4 గంటల నుంచి డిసెంబర్ 5 సాయంత్రం 4 గంటల వరకు, డిసెంబర్ 9 కౌంటింగ్ రోజున డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అన్ని హోల్‌సేల్ మద్యం డిపోలు, మద్యం డిసిలరీలు, రిటైల్ మద్యం దుకాణాలు, బార్‌లు, కల్లు దుకాణాలు తదితరాలను మూసి ఉంచాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు.

**ఓటర్లకు విధులకు ఆలస్యంగా వచ్చేలా అనుమతులు ఇవ్వాలి**

ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఉప ఎన్నికలకు డిసెంబర్ 5న పోలింగ్ జరుగనుంది. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రయివేటు యాజమాన్యాలు, సంస్థల్లో పని చేస్తూ ఎంఎల్‌సి ఉప ఎన్నికల్లో ఓటు హక్కు కలిగి ఉన్న ఓటర్లు డిసెంబర్ 5న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఈ క్రమంలో భాగంగా విధులకు ఆలస్యంగా రావడానికి అనుమతి, షిఫ్టుల వారీగా పని చేస్తుంటే వారి అభ్యర్థన మేరకు షిఫ్టులను సర్దుబాటు చేయడం వంటివి అనుమతించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ప్రయివేటు యాజ మాన్యాలు, సంస్థలకు మంగళవారం ఓ ప్రకటనలో సూచించారు.

## పోలింగ్ కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి - అయినవిల్లి

మండల కార్యాలయంలో జరగనున్న టీచర్ ఎంఎల్‌సి పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం ఎంఎల్‌సి ఎన్నికల పరిశీలకులు హర్షవర్ధన్ పరిశీలించారు. కార్యక్రమంలో కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీకర్, తహాశీల్దార్ నాగలక్ష్మమ్మ, ఎంపిడిఒ భీమారావు మరియు మండల సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకులు హర్షవర్ధన్

## తహశీల్దార్‌ను కలిసిన టిడిపి నేతలు

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

సఖినేటిపల్లి మండల తహశ్శీల్దార్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వరరావును టిడిపి నేతలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సఖినేటిపల్లి, రాజోలు టిడిపి మండల శాఖ అధ్యక్షులు ముప్పర్తి నాని, గుబ్బల శ్రీనివాస్, రాజోలు నియోజకవర్గం టిడిపి బూత్ కమిటీల కన్వీనర్ చాగంటి స్వామి తహశీల్దార్ ను కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

## పలు అంశాలపై మండల అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి -అల్లవరం


ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలపై మండల అధికారులతో ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ బి.కృష్ణ మోహన్, తహశీల్దార్ వివిఎల్.నరసింహరావు మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలు అయిన విద్యార్థుల అపార్ ఐ డి క్రియేషన్, నీటి సంఘాల ఎన్నికలు, ఉపాధి హామీ రోడ్ల నిర్మాణం, ఎంఎస్ఎంఇ సర్వే, ధాన్యం కొనుగోలు వంటి అంశాల్లో పురోగతి మెరుగు పరుచు కోవాలని అధికారులకు సూచించారు. అనంతరం జరిగిన కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి లక్ష్మణ రావు, ఎఇ పిఆర్.ఫకీర్, వ్యవసాయ శాఖ అధికారి ఎన్‌వివి. సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ స్వామి, ఎంఇఒ కిరణ్ బాబు, ఎపిఒ శ్రీను బాబు పాల్గొన్నారు.

## 6 నుంచి షష్టి ఉత్సవాలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని అంగర, కపిలేశ్వరపురం గ్రామాల్లో కొలువైయున్న వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి ఉత్సవాలు ఈనెల 6 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారులు కృష్ణ చైతన్య, ఎం.రాంబాబు రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ 6 వతేదీ నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలు ఈ11వ తేదీతో ముగుస్తాయన్నారు. ఆలయాల వద్ద అంగర ఎస్ ఐ రవికుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు.

**కార్టూ'నిజం'**




# ఘనంగా వికలాంగుల దినోత్సవం



ఈదరపల్లిలో వికలాంగులతో ఆర్‌డిఒ మాధవి

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని జిల్లాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలకేంద్రాలోని భవిత కేంద్రాల్లో నిర్వహించిన వికలాంగుల దినోత్సవాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు. వికలాంగులను సన్మానించారు.

**అమలాపురం రూరల్:** . స్థానిక మండల పరిధిలో ఈదరపల్లి పంచాయతీ లో ఉన్న హరిమనో వికాస కేంద్రం ప్రత్యేక పాఠశాల్లో వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్‌డిఒ కె. మాధవి పాల్గొని దివ్యాంగుల పిల్లలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమం లో సంస్థ డైరెక్టర్ ఎస్.రాజకుమార్, సిబ్బంది పి.ఆనంద్, పి.లోకేష్, వి.బాబి తదితరులు పాల్గొన్నారు. కాకినాడ జెన్‌టియు కాలేజీ ఆవరణలో నిర్వహించిన వికలాంగ దినోత్సవం సభా కార్యక్రమంలో అమలాపురం చిందాడగరువుకు చెందిన మోటూరి వెంకటేశ్వరరావును సన్మానించారు. **అమలాపురం:** కాకినాడలో జెఎన్‌టియు లో జరిగిన కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం వివిధ సంఘాల నాయకులను సన్మానించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఆంధ్రప్రదేశ్ వికలాంగ మహా సంఘటన మాజీ ప్రతినిధి నిమ్మకాయ సురేష్ కు మెమెంటో ,శాలువా సర్టిఫికెట్ అందజేశారు. **మామిడికుదురు:** వికలాంగులను ప్రభుత్వం ప్రోత్సహిస్తే వారు ఏదైనా సాధించగలరని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా గోగన్నమఠంలో మంగళవారం జరిగిన వైసిపి నాయకుల సమావేశంలో వికలాంగులకు శాలువాలు కప్పి సన్మానించారు. వికలాంగులకు ప్రతి ఒక్కరూ అండగా నిలిచి వారి హక్కుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు తోడుగా నిలవాలన్నారు. కార్యక్రమంలో సాగి సత్తిబాబు రాజు, కటకంశెట్టి ఆదిత్య, పాటి శివకుమార్, బొలిశెట్టి భగవాన్, తాడి సహదేవ్ తదితరులు పాల్గొన్నారు. మండల విద్యా వనరుల శాఖ కార్యాలయంలో ఎంఇఒలు ఎస్‌వివిఎస్.లక్ష్మీనారాయణ, ఎం. .వెంకన్నబాబు అధ్యక్షతన ఐఇఆర్‌పిల యొక్క నిర్వహణలో వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. భవిత విద్యార్థులకు బహుమతులు అందజేశారు కార్యక్రమంలో తహశీల్దార్ వైవి.సుబ్రహ్మణ్య చారి, సమగ్ర శిక్ష సిఎంఒ బివివి. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు **ఆలమూరు:** మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భవిత బాలలతో వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ అయిన అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ బి.విద్యా ప్రసన్న ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. అనంతరం భవిత పాఠశాలలో విద్య నభ్యసిస్తున్న పిల్లలకు విద్యా ప్రసన్న, ఏసు దంపతులు పళ్ళు, వాటర్ బాటిల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో భవిత టీచర్స్ పాల్గొన్నారు. కొత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో ముందుగా వికలాంగుల దినోత్సవం జరిపి, ఇందులో భాగంగా ప్రిన్సిపల్ డాక్టర్ వి.నరసింహ స్వామి సేవలను కొనియాడుతూ గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు సమక్షంలో పలువురు అధ్యాపకులు దుశ్శాలువా కప్పి సత్కరించారు. **అయినవిల్లి:** వికలాంగుల దినోత్సవం అయినవిల్లి మండలం భవిత సెంటర్ నందు ఎంఇఒ శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. భవిత సెంటర్ ఐఇఆర్‌టిలు వేంకటేశ్వర రావు, సౌజన్య, సిరిపల్లి ఐఇడిఎస్ ఎస్.సబీనా మాట్లాడారు. కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ అనిల్ కుమార్, సిఆర్‌ఎంటిలు, ఎమ్ఆర్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** నగర పంచాయతీ పరిధిలో స్థానిక భవిత స్కూల్ నందు వికలాంగుల దినోత్సవం సందర్భంగా మండల లీగల్ సర్వీసెస్ కమిటి చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు దాసరి సత్యనారాయణ, భవిత స్కూల్ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. **కొత్తపేట**: కొత్తపేట మండలంలో గౌతమి నగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల భవిత కేంద్రం నందు పాఠశాల హెచ్‌ఎం ఎ.సుభాష్ చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహిం చిన కార్యక్రమానికి ఎంఇఒలు ఎం.హరిప్రసాద్, కె.లీలావతి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వికలాంగుల విద్యార్థులకు, తల్లిదండ్రులకు గౌతమి నగర్‌కు చెందిన మట్టపర్తి శాంత కుమారి సహకారంతో భోజన సదుపాయం కల్పించారు. కార్యక్రమంలో జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎన్.సత్యనారాయణ, ఐఇడిఎస్ఎస్ ఉపాధ్యాయురాలు కె.లక్ష్మీ కుమారి తదితరులు పాల్గొన్నారు. **రావులపాలెం:** స్థానిక భవిత సెంటర్ లో మండల విద్యాశాఖ అధికారులు నాగకుమార్, శ్రీనివాసరాజు అధ్యక్షతన జరిగిన వికలాంగుల దినోత్సవానికి ముఖ్యఅతిథిగా తహశీల్దార్ ముక్తేశ్వరరావు హాజరయ్యారు. భవిత సెంటర్ నిర్వహిస్తున్న ఐఇఆర్‌పి లు దుర్గ నాగలక్ష్మి, ప్రశంసించి వికలాంగులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జిల్లా ఎఎల్ఎస్ఒ రమేష్ బాబు మాట్లాడారు. కార్యక్రమానికి కాశీ అన్నపూర్ణ సేవా సమితి వికలాంగులకు భోజనం, మంచి నీరు బాటిల్స్, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా సమగ్ర శిక్ష ఎఎల్‌సి డి.రమేష్ బాబు, ల్యాంప్ ఆర్గనైజేసన్ కో ఆర్డినేటర్ సుబ్బాయమ్మ, బాలికల ఉన్నత పాఠశాల చైర్మన్ కోట సోమేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట:** వికలాంగుల దినోత్సవాన్ని మాచవరం భవిత సెంటర్ నందు ఎంఇఒలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. వికలాంగులకు ఎమ్.తాతాజీ బహుమతులు శిరిగినీడి వెంకటేశ్వరరావు భోజన సదుపాయాలు, గంగలకుర్రు హైస్కూల్ హెచ్ఎం నాగజ్యోతి, తొండవరం హైస్కూల్ క్రాస్ట్ టీచర్ ఎం.రాజేశ్వరి, కత్తుల వెంకటేశ్వరరావు లు స్వీట్స్, కేకు లు సమకూర్చారు. భవిత టీచర్ ఎస్.కె బేగం స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లను సన్‌షైన్ కె.పైడిరాజు, బాలాజీ, రామాకుమారి కలసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



గోగనమఠంలో వికలాంగులను సన్మానిస్తున్న గొల్లపల్లి



రాష్ట్ర ఎంపిపిల సమావేశంలో పాల్గొన్న అంబటి భవాని

## వైసిపి ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎంపిపి భవాని

ప్రజాశక్తి - రామచంద్రపురం

వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర స్థాయి వైసిపి ఎంపిపిల సమావేశం నిర్వహించారు. సమావేశ అనంతరం రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటుచేశారు. రాష్ట్రకమిటీలో ఎగ్జి క్యూటివ్ మెంబెర్‌గా రామచంద్రపురం ఎంపిపి అంబటి భవాని నియమితులయ్యారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎంపికైన అంబటి భవాని మాట్లాడుతూ తనను ఎంపిక చేసిన మాజీ సిఎం వైఎస్.జగన్‌మోహనరెడ్డి కి, సజ్జల రామకృష్ణారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డికి, నియోజకవర్గ ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాష్‌కు, కమిటి సభ్యులకు కృతజ్ఞతలు. తెలిపారు.

## పంట కాలువ పనులు వేగవంతం

ప్రజాశక్తి - ఆలమూరు

పంట కాలువల్లో శుభ్రత పనులు గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా జరుగుతున్నాయని టిడిపి మండల అధ్యక్షులు మెర్ల గోపాల స్వామి అన్నారు. మంగళవారం ఆయన చొప్పెల్ల పంట కాలువలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు పంట సాగుకు అనుకూలంగా కాలువ శుభ్రత పనులు ఉపాధి హామీ చట్టంలో 2024-25 ఏడాది పనుల్లో గుర్తించినట్లు తెలిపారు. ఈ మేరకు ఆ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ఉపాధి కూలీలకు సమయానికి వేతనాలు చెల్లించాలని ఆయన ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్.సత్యనారాయణను కోరారు. కార్యక్రమంలో రైతులు, కూలీలు, పాల్గొన్నారు.

## 'అక్కిన'ను కలిసిన వరప్రకాష్

ప్రజాశక్తి - మండపేట

టిటిడి బోర్డు సభ్యులుగా నియమితులైె అక్కిన ముని కోటేశ్వరరావును మండపేట మాజీ మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీ వరప్రకాష్ మర్యాద పూర్వకంగా కలిశారు. విబిసి న్యూస్ డైరెక్టర్, ఎంపిఎస్ విద్యా సంస్థల అధినేత వల్లూరి చిన్నారావు, మండపేట సొసైటి మాజీ అధ్యక్షులు మల్లిపూడి గణేష్, వల్లూరి శ్రీనివాస్ లతో కలిసి అభినందనలు తెలియజేశారు. రాజమహేంద్రవరంలోని ఆయన నివాసంలో పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువాతో సత్కరించారు. భవిష్యత్ లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు అభిలషించారు



అంబాజీపేట పిహెచ్‌సిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న వైద్య బృందం

## కిర్కారి సేవలపై అవగాహన

ప్రజాశక్తి - అంబాజీపేట

తల్లీబిడ్డల ఆరోగ్యానికి సంబంధించిన సలహాలు సూచనల కోసం కేంద్రం తీసుకొచ్చిన కిర్కారి సేవలు మొబైల్ ఫోన్లో అందుబాటులోకి వచ్చాయని అంబాజీపేట పిహెచ్‌సి వైద్యాధికారి కెఎన్.శ్రీనివాస్ పేర్కొన్నారు. వాటిపై గర్భిణులకు, ఏడాదిలోపు పిల్లల తల్లిదండ్రులకు ఆయన అవగాహన కల్పించారు. అంబాజీపేట పిహెచ్‌సిలో మంగళవారం ఆశా వర్కర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. 0124451660 మొబైల్‌లో ఈ నెంబర్ ద్వారా కిర్కారి సేవలందించబడునని అన్నారు. గర్భిణులు కిర్కారీ సేవలు తిరిగి వినాలంటే 14423 నంబర్‌కు డయల్ చేయాలన్నారు. ఇందులో ప్రతి వారం డాక్టర్ అనిత ఫోన్ చేసి గర్భధారణ, బిడ్డ తయారీకి అవసరమైన ఆరోగ్య సలహాలు ఏడాది వరకు ప్రతివారం వస్తాయన్నారు. ఈ సేవలు సద్వినియోగం చేసు కోవాలన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఒ బి.అప్పారావు, ఎంపిహెచ్ఎస్ వి.శాంత కుమారి, ఎమ్మెల్ హెచ్ పిసి హెచ్ఒఎస్, ఎ.అన్నముడు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



రగ్గులు పంపిణీ చేసిన ఎంఎల్‌ఎ దేవప్రసాద్, చిత్రంలో లతేంద్రవర్మ

## లతేంద్ర వర్మ సేవలు అభినందనీయం : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి- రాజోలు

రాజోలు శ్రీ ముదునూరి అక్కిరాజు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎం.లతేంద్రవర్మ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎంఎల్‌ఎ దేవ వరప్రసాద్ అన్నారు.మంగళవారం రాజోలు మండలంలో బాలికల ఇంటిగ్రేటెడ్ హాస్టల్ విద్యార్థులకు ముదునూరి అక్కిరాజు చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన 136 రగ్గులను ఎంఎల్‌ఎ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎంఎల్‌ఎ దేవ వరప్రసాద్ మాట్లాడుతూ అక్కిరాజు ట్రస్ట్ సేవలను కొనియాడారు.ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలపై హర్షం వ్యక్తం చేశారు. హాస్టల్ లోని ఫ్లోరింగ్ మరియు మరుగుదొడ్లు సక్రమంగా లేవని ఎంఎల్‌ఎ దృష్టికి తీసుకురావడంతో అక్కిరాజు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు స్పందించి వాటిని ఆధునికీకరణ చేస్తానని హామీ ఇవ్వడంతో ఎంఎల్‌ఎ అభినందనలు తెలిపారు. అనంతరం దుశ్శాలువాతో లతేంద్రవర్మను సత్కరించారు. ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరక్టర్ జి.పెదకాపు, రాజోలు సర్పంచ్ రేవు జ్యోతి,జగడం సత్యనారాయణ, సూరిశెట్టి బాబి, కుంపట్ల చిన్నారి, గెడ్డం బాల శేఖర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## హక్కులపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - ముమ్మిడివరం




మాట్లాడుతున్న సిఐ మోహన్‌కుమార్

ప్రతి ఒక్కరూ హక్కులపై అవగాహన కలిగివుండటం ఎంతో అవసరమని సిఐ ఎం. మోహన కుమార్ పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక మహిళా స్త్రీ శక్తి భవనంలో ఇండియన్ సోషల్ ఇన్‌స్టిట్యూట్ (బెంగళూరు), కార్మెల్ సిస్టర్స్ ఆఫ్ థెరిస్సా (అమలాపురం), పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ (ముమ్మిడివరం)సంస్థలు సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమం పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కన్నిడి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మోహన్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో యువత సైబర్ క్రైమ్ బారిన పడుతున్నారని, వీటి బారిన పడకుండా ఉండాలంటే యువత తమ వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా భద్రపరచుకోవలసిన అవశ్యకత ఉందని సూచించారు ఎంఇఒ రమణ శ్రీ మాట్లాడుతూ ఆధునిక విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులను ఆకళింపు చేసుకోవాలన్నారు. ఎస్ఐ జ్వాలా సాగర్ మాట్లాడుతూ సైబర్‌క్రైమ్‌పై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వాలు అమలు చేస్తున్న విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు మహిళా సంరక్షణపై విరివిగా సదస్సులు నిర్వహించడం ద్వారా అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఐఎస్ఐ కో ఆర్డినేటర్ కరుణా రావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు వాటి అమలు తీరుతో పాటు విద్యా, వైద్యం, వినియోగదారుల చట్టం, బాలల హక్కులు మరియు మానవ హక్కులపై అవగాహన కల్పించి యువతలో చైతన్యం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిస్టర్ సునీత, విద్యార్థులు మరియు మహిళలు సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు ఘోరాలు

## చోరీ కేసులో ఇద్దరి అరెస్ట్ నగదు, నగలు స్వాధీనం..

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్ల చోరీ కేసులో మంగళవారం పోలీసులు ఇద్దరిని అరెస్టు చేసి, నగదు, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. సిఐ సిహెచ్.విద్యా సాగర్ తెలిపిన వివరాలు ప్రకారం .. చొప్పెల్లకు చెందిన విశ్వనాధుల వీరభద్రరావు ఇంట్లో నవంబర్ 26న రూ.3 లక్షల నగదు, 48 గ్రాముల బంగారు ఆభరణాలు (నెక్లెస్) గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించుకుని పోయారన్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆలమూరు ఎస్ఐ ఎం.అశోక్ కేసు నమోదు చేశారు. ఈ కేసుపై ప్రత్యేక పోలీస్ బందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు ముమ్మరం చేశామన్నారు. ఈ కేసులో వీరభద్రరావు సమీప బంధువులపై అనుమానం రావడంతో దర్యాప్తు చేశామన్నారు. ఈ క్రమంలో మంగళవారం చొప్పెల్ల వద్ద అనుమానస్పదంగా తిరుగుచున్న కడియం మండలం రాజవోలుకు చెందిన తమ్మ వినోద్‌కుమార్, అదే గ్రామానికి చెందిన ఏలూరు పవన్‌కుమార్‌లను నిలదీయడంతో ఈ నేరం తామే చేసినట్లు అంగీకరించారు. దీంతో వారిని అరెస్టు చేసి, దొంగలించిన రూ.3 లక్షల నగదు, 48 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీన పరుచుకున్నట్లు సిఐ విద్యాసాగర్ తెలిపారు. అతి తక్కువ కాలంలో ఈ కేసును చేదించిన రావులపాలెం సిఐ విద్యాసాగర్, ఆలమూరు ఎస్ఐ ఎం.అశోక్, ఇన్‌ఛార్జి ఎస్ఐ ఎస్.రాము, సిబ్బంది ఎస్.బ్లేస్సన్, పి.గంగాధర్, బి.నెహ్రూ, బి.శ్రీనివాసు, సిహెచ్.దుర్గాప్రసాద్‌లను జిల్లా ఎస్‌పి బి.కష్ణారావు, కొత్తపేట డిఎస్‌పి వై.గోవిందరావు అభినందించారు.

## ఇద్దరిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మద్యం మత్తులో ఇష్టానుసారంగా వాహనాలను నడుపుతున్న ఇద్దరు వ్యక్తులపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాలు ప్రకారం.. మండలంలోని లొల్ల గ్రామంలో ఇద్దరు వ్యక్తులు మంగళవారం మద్యం తాగి వాహనాలు నడుపుతున్నారు. వీరిద్దరినీ అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు..

## వివాహిత అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వివహిత అదృశ్యమైన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం...మండలంలోని ర్యాలీ గ్రామానికి చెందిన పల్లేటి జమునరాణికి వివాహమైంది. ముగ్గురు పిల్లలు సంతానం, భర్త సత్యనారాయణ ఆటోడ్రైవర్‌గా పనిచేస్తూ భార్య పిల్లలను పోషించుకుంటున్నాడు. ఇటీవల కాలంలో భార్యాభర్తలకు మనస్పర్ధలు ఏర్పడడంతో గత నెల 26న ఇంటి నుంచి ఆమె ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయింది. భర్త సత్యనారాయణ మరియు కుటుంబ సభ్యులు చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు బంధువుల ఇంటి వద్ద వెతికినప్పటికీ ఆమె ఆచూకీ తెలియలేదు. దీంతో మంగళవారం స్థానిక స్టేషన్లో ఆమె భర్త సత్యనారాయణ ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్ రాము తెలిపారు.

## 800 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని జె.తిమ్మాపురంలో మంగళవారం నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ అర్జున్‌రావు తెలిపారు. అలాగే నీలాద్రి రావు పేట గ్రామంలో నిర్వహించిన దాడుల్లో 9 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని మహిళను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జరిమానాలు

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేటలో మంగళవారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 17 మందిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపర్చగా వీరిలో 13 మందికి ఒక్కొక్కరికీ రూ.10 వేలు చొప్పున న్యాయమూర్తి జరిమానా విధించారని సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. అలాగే ముగ్గురికి 7 రోజులు, ఒకనికి 2 రోజులు జైలు శిక్షను విధించినట్లు తెలిపారు.

## చోరీ కేసులో నిందితుని అరెస్ట్

ప్రజాశక్తి - మామిడికుదురు

స్థానిక బండారు వారి వీధిలో బంగారు గొలుసు చోరీ కేసులో నిందితుడు కల్వ కొలను హేమంత కుమార్‌ను అరెస్టు చేశామని నగరం ఎస్ఐ చైతన్యకుమార్ మంగళవారం తెలిపారు బాధితురాలు అడబాల శేషకుమారి ఫిర్యాదు మేరకు గత నెల 29న కేసు నమోదు చేశామన్నారు. దగ్గర బంధువైన నిందితుడు పెనుమలూరు మండలం తాడిగడపకు చెందినవాడని, రెండవ నిందితుడి కోసం గాలింపు చేయుచున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఉపాధ్యాయునిపై కేసు నమోదు

ప్రజాశక్తి - పి.గన్నవరం

నాగులంక ప్రాథమిక పాఠశాల్లో విద్యార్థులు పట్ల అసభ్యకర ప్రవర్తన లైంగిక దాడికి పాల్పడుతున్న ఉపాధ్యాయుడికి విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. పొన్నమండ గ్రామానికి చెందిన కీచక ఉపాధ్యాయుడు పిండి శ్రీనివాస్ విద్యార్థినులకు సెల్‌ఫోన్‌లో అసభ్యకర చిత్రాలు చూపిస్తూ అసభ్య ప్రవర్తనను స్కూల్లో పనిచేస్తున్న ఆయా గమనించి స్థానికులకు తెలిపింది. దీంతో వారు ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేశారు. పి.గన్నవరం సిఐ ఆర్.భీమరాజు పర్యవేక్షణలో అంబాజీపేట ఎస్ఐ కె.చిరంజీవి ఉపాధ్యాయుడిని స్టేషన్‌కు తరలించారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. కొత్తపేట డిఎస్‌పి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

## ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - రాజానగరం

మండలంలోని నరేంద్రపురంలో మంగళవారం పొలంలో దమ్ము చేస్తుండగా ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ వెలుగుల శివ(31) మృతి చెందాడు. అతనికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ మనోహర్ పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

# పిఎసియస్‌ల ద్వారా బరకాల సరఫరా

జెసి టి నిషాంతి

ప్రజాశక్తి - అమలాపురం

సహకార సంఘాల ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు బారకాలు సరఫరా చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ టి నిషాంతి తెలిపారు. మంగళవారం అయినవిల్లి మండలం, సిరిపల్లి రైతు సేవా కేంద్రంలో నలుగురు రైతులకు జాయింట్ కలెక్టర్ బరకాలు సరఫరా చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను వర్షాల మూలంగా కోల్పోకుండా కాపాడుకోవడానిక కలెక్టర్ ఆదేశాల మేరకు రైతులకు సహకార సంఘాల ద్వారా జిల్లావ్యాప్తంగా బరకాలు అందిస్తున్నామన్నారు. అవసరమైన రైతులు పిఎసియస్ ల ద్వారా బరకాలు తీసుకుని ఉపయోగించుకుని అవసరం తీరిన తర్వాత తిరిగి సహకార సంఘాలకు ఇచ్చేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 151 పిఎసిఎస్ ల పరిధిలో 221 క్లస్టర్లలో ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. అకాల వర్షాలు కారణంగా పండించిన ధాన్యం తడవకుండా కాపాడుకోవడానికి 65 పిఎసియస్‌లకు రూ.14 లక్షల 40 వేల లువ గల 800 బరకాలను కొనుగోలు చేసి అందించామన్నారు. సంబంధిత పిఎసిఎస్ పరిధిలో అవసరమైన రైతులకు ఆర్‌ఎస్‌కె కేంద్రాల్లో పరకాల సరఫరా చేస్తామన్నారు. ముమ్మిడివరం అమలాపురం కోపరేటివ్ సబ్ డివిజన్లో 300 బరకాలు, రాజోలు సబ్ డివిజన్లో 100 బరకాలు, కొత్తపేట సబ్ డివిజన్లో 188, ఆలమూరు సబ్ డివిజన్లో 119, రామచంద్రపురం సబ్ డివిజన్లో 93 బరకాలను పిఎసిఎస్ లకు అందించామన్నారు. రాష్ట్రంలో ప్రథమంగా అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనే రైతులకు బరకాలు అందించామని జెసి పేర్కొన్నారు. కార్యక్రమం లో జిల్లా సహకార అధికారి యస్ మురళీ కృష్ణ, సచివాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు. **అయినవిల్లి:** మండలంలోని సిరిపల్లి గ్రామంలోని రైతు సేవాకేంద్రాన్ని మంగళవారం జెసి టి.నిషాంతి పరిశీలించారు. ఈ సందర్భంగా సొసైటీ ద్వారా రైతులు ధాన్యం భద్రపరచుకొనుటకు అవసరమైన సుమారు 16 బరకాలను జెసి చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. మండల వ్యవసాయ అధికారి వై.శోభారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగలక్ష్మమ్మ, డిస్ట్రిక్ కోఆపరేటివ్ ఆఫీసర్ డి.మురళీకృష్ణ, సొసైటీ సిఇఒ సవరపు శ్రీనివా సరావు స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



రైతులకు బరకాలు అందజేస్తున్న జెసి

# కె. గంగవరంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘన




కె.గంగవరం బస్టాండ్ వద్ద ఫ్లెక్సీ

ప్రజాశక్తి కె.గంగవరం

ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలు ఈనెల 5న జరగనున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ను ఎన్నికల కమిషన్ అమలుపరిచింది. దీని ప్రకారం రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు, రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు ఏర్పాటు చేయాల్సి ఉంది. పలు పంచాయతీల్లో ఎన్నికల కోడ్ పాటించి ఫ్లెక్సీలను కవర్లతో మూసివేయడం, విగ్రహాలకు ముసుగులు వేయటం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అయితే మండల కేంద్రమైన కె. గంగవరంలో బస్టాండ్ వద్దనుకున్న ఫ్లెక్సీకి మూసుకు వేయకుండా వదిలివేశారు. దీంతోపాటుగా మెయిన్ రోడ్డులోనూ, దంగేరు వెళ్లే రహదారిలోనూ ఫ్లెక్సీలు బాహటంగా దర్శనమిస్తున్నాయి. వీటిని చూసిన వారు కె.గంగ వరం ఎన్నికల కోడ్ వర్తించదా అంటూ విమర్శి స్తున్నారు. దీనిపై రెవెన్యూ పోలీస్ అంతరంగం కలగజేసుకుని ఫ్లెక్సీలను వెంటనే తొలగించే ఏర్పాట్లు చేయాలని పలువురు కోరుతున్నారు.




కె. గంగవరం మెయిన్ రోడ్డు



ఎఎస్‌డబ్ల్యూగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్‌ను అభినందిస్తున్న వార్డెన్లు

## రామచంద్రపురం ఎఎస్‌డబ్ల్యూగా శ్రీనివాస్

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా అబ్బిరెడ్డి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆయన రామచంద్రపురం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఇక్కడ పనిచేసిన వెంకటేశ్వరావు ఉద్యోగ విరమణ చేయడంతో సీనియర్ వార్డెన్ అయిన అబ్బిరెడ్డి శ్రీనివాస్‌ను నియమిస్తూ డైరెక్టర్ అఫ్ సోషల్ వెల్ఫేర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి . ఈ మేరకు ఆయన భాధ్యతలు స్వీకరించారు .ఈ సందర్భంగా రామచం ద్రపురం డివిజన్ పరిధిలోని వసతి గృహ సంక్షేమ అధికారులు పలువురు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు .



నాస్ సర్వే పరీక్షకు సూచనలు ఇస్తున్న మండల విద్యాశాఖ అధికారులు

## 'నాస్ సర్వే' పరీక్ష నిర్వహణపై సూచనలు

ప్రజాశక్తి -మామిడికుదురు

ఈ నెల 4న నిర్వహించే నాస్ సర్వే పరీక్షకు ఎంపిక చేసిన నగరం, పాశర్లపూడి హైస్కూళ్లు, ఎడ్యుకేర్(నగరం), శ్రీచైతన్యస్కూల్ (మొగలి కుదురు) నందు జరిగే నాస్‌సర్వే పరీక్ష నిర్వహణకు ఇన్విస్టిగేటర్స్, ప్రధానోపాధ్యాయులతో మంగళవారం మండల విద్యా వనరుల కేంద్రంలో సమా వేశం నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారులు ఎస్‌వివిఎస్.లక్ష్మీ నారాయణ, ఎం.వెంకన్నబాబుల అధ్యక్షతన జరిగిన సమావేశం లో ఫీల్డ్ ఇన్విస్టిగేటర్లకు పరీక్ష ఎలా నిర్వహించాలి మరియు వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. జిల్లా విద్యాశాఖాధికారి వెబ్ మీటింగ్ కూడా నిర్వహించారు. సమావేశంలో తహశీల్దార్ వైవి.సుబ్రహమణ్యాచారి, సమగ్రశిక్ష సిఎంఒ బివివి.సుబ్రహ్మణ్యం, నాస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయలు, ఫీల్డ్ ఇన్విస్టిగేటర్లు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలని వినతి

ప్రజాశక్తి - అమలాపురం



కొండేటి చిట్టిబాబు

ఫెంగల్ తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు వరి పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని డిసిసి అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం అందించాలని, ఉచితంగా నారుమడులు ఏర్పాటుకు విత్తనాలు సరఫరా చేయాలని విన్నవించారు. గత ప్రభుత్వంలో ఈ క్రాప్ చేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించే వారిని ప్రస్తుత కూటమి ప్రభుత్వం అదే విధానాన్ని కొనసాగించి ఆ రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ తరపు పార్టీ తరపున ఆయన డిమాండ్ చేశారు.

## వెంకన్న ఆదాయం రూ.3.37 కోట్లు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

కార్తీక మాసం పర్వదినం పురస్కరించుకొని వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి నెలరోజులపాటు రూ. 3,37,13,952 ఆదాయం సమకూరిందని ఆలయ డిసి నల్లం చక్రధర్ రావు మంగళవారం తెలిపారు. సేవలు వల్ల ఆదాయం రూ.5, 759,77, ప్రత్యేక దర్శనం వల్ల ఆదాయం రూ.60లక్షల59 వేలు, విశిష్ఠ దర్శనం వల్ల రూ.80,86,800, వేదాశీర్వచనం వల్ల రూ.47,54,160, అన్న ప్రసాద విరాళములు ద్వారా ఆదాయం రూ.56 లక్షల 88,852, లడ్డు విక్రయం రూ.61,24,230, ఇతర విరాళాల ఆదా యం రూ.1లక్ష 38,832, ఆన్లైన్ ద్వారా ఆదాయం రూ.22,86101 సమకూరినట్లు ఆలయ డిసి తెలిపారు.

## నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలంలోని అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని మంగళవారం హైదరాబాద్‌కు చెందిన శ్రీధర్ నరసింహమూర్తి కుటుంబ సభ్యులు దర్శించికుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి నిత్య అన్నదాన నిధికి రూ.10,001 విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇఒ సతీష్ రాజు తెలిపారు. వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి వారి చిత్రపటమును అందజేశారు.

## వైసిపి విజయం కోసం కార్యాచరణ చేపట్టాలి : గొల్లపల్లి



వైసిపి నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న గొల్లపల్లి

ప్రజాశక్తి - మామిడికుదురు

ఎంఎల్‌సి, సాగునీటి సంఘాల.ఎన్నికలలో వైసిపి విజయం సాధించే దిశగా కార్యాచరణ చేపట్టాలని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యరావు అన్నారు గోగన మఠంలో మంగళవారం రాజోలు నియోజకవర్గానికి చెందిన ఏడు గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, నాయకులతో సమావేశం నిర్వహించారు వైసిపికి ప్రజల్లో మంచి ఆదరణ ఉందని, జగన్ నాయకత్వాన్ని కోరుతున్నారని ఇదే స్ఫూర్తితో గ్రామస్థాయిలో పార్టీని పటిష్ట పరిచి జగన్ నాయకత్వాన్ని బలపరచాలన్నారు రైతుల కోసం పనిచేసే పార్టీ నాయకులను సాగు నీటి సంఘాల ఎన్నికల్లో బలపరచాలని కోరారు. సమా వేశంలో కటకంశెట్టి ఆదిత్య, పాటి శివకుమార్, కూనపరెడ్డి రాంబాబు, రాగి సత్తిబాబు రాజు, ఎస్ వి వి ఎస్ నరసింహ వర్మ, బొలిశెట్టి భగవాన్, వలవల సత్యమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు జవాబుదారీతనంతో పనిచేయాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఉద్యోగులు జవాబుదారీతనంతో పని చేయాలని ఆర్‌డి కమిషనర్ నరసింహరావు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ఆరు మున్సిపాలిటీ కమిషనర్లు, ఇంజినీరింగ్ అధికారులు శానిటరి అధికారులు, పురపాలక సంఘవిభాగాల అధికారులతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ వి.అయ్యప్ప నాయుడు, డిఇ శ్రీకాంత్, ఆర్‌డి కార్యాలయ సూపరింటెండెంట్ జి రాధాకృష్ణ, వేణు ఇతర పురపాలక సంఘాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ ఛార్జీల పెంపుతో ప్రజలపై భారం

ప్రజాశక్తి - అల్లవరం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపిందని ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ మంగళవారం ఒక ప్రకటన విమర్శించారుర. తక్షణమే ఈ కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గడచిన ఆరు నెలల్లోవరుసగా రెండు సార్లు ట్రూప్ ఛార్జీల పేరిట రూ.15,485.36 కోట్ల భారం ప్రజలపై మోపి, ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు.

## ద్వారపూడిలో పరంజ్యోతి వర్ధంతి

ప్రజాశక్తి - మండపేట

ద్వారపూడిలో పాత బట్టల మార్కెట్ వద్ద గల పార్శిల్ అండ్ క్లాత్ మార్కెట్ కార్మిక సంఘం (ఐఎఫ్‌టియు అనుబంధం) ఆఫీసులో యూని యన్ నాయకులు దేపాటి సత్యనారాయణ అధ్యక్షతన గుర్రాల పరంజ్యోతి 19వ వర్ధంతి మంగళ వారం నిర్వహించారు. కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ జె.సత్తిబాబు, జిల్లా పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆర్.రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గాయాలు

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట శివారు కాకినాడ వెళ్లే రోడ్‌లో మంగళవారం ఎదురెదురుగా బైకులు ఢీకొని ముగ్గురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. రామవరం గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు కాకినాడ పిఆర్ కళాశాలకు బైకుపై వెళ్తుండగా అదే మార్గంలో కాట్రవులపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి బైక్‌పై బెండకాయల బస్తా లోడుతో వస్తుండగా ఎదురెదురుగా ఢీకొట్టుకున్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు విద్యార్థుల కు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## బాబు రాజేంద్రప్రసాద్ జయంతి

ప్రజాశక్తి - కొత్తపేట

విద్యాబాల మందిర్ హైస్కూల్లో మంగళ వారం మాజీ రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి కరస్పాండెంట్ అనురాధ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## 150 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

నేషనల్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు ఎస్‌డబ్ల్యూ కల్విట్ 100వ పుట్టినరోజు వేడుక మంగళవారం అమలాపురం స్థానిక ఎల్ఐసి బ్రాంచ్ నందు డెవలప్మెంట్ ఆఫీసర్స్ సెక్రటరీ ఎన్.సుబ్రహ్మణ్యం అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం నిర్వహించిన మెడికల్ క్యాంప్ నందు సుమారు 150 మందికి ఉచిత వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో కె.సుధీర్‌రెడ్డి, ఎబిఎం ప్రసన్నకుమార్, ఎఒలు చక్రవర్తి, కామేశ్వరరావు, డిఒ యూనియన్ ప్రెసిడెంట్ ఎస్‌ఎస్.నాయుడు, డిఒలు రామారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.